**Sakshi**

### రెవెన్యూ, నీటిపారుదల శాఖల్లోని

# 423 ఖాళీల భర్తీ

సాక్షి, హైదరాబాద్

రెవెన్యూ, నీటి పారుదల శాఖల్లో 423 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెవెన్యూ శాఖలోని సర్వే, సెటిల్‌మెంట్ విభాగంలో ఖాళీగా ఉన్న 273 డిప్యూటీ సర్వేయర్ పోస్టులు, నీటి పారుదల శాఖలోని 150 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టులు భర్తీ కానున్నాయి. ఈ పోస్టుల భర్తీకి రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) విడిగా నోటిఫికేషన్ జారీ చేసింది.